
చెహోవ్ కథలు



# చింతామణి



**రష్యన్‌మూలం: చెహోవ్**
**తెలుగు గొంతు: కరుణారుణ**

ఆ రోజుల్లో, ఇంకా వయసులో ఉన్నప్పుడు స్టేజీమీద ఓ వెలుగు వెలిగిపోతున్నప్పుడు ఒకనాడు తనూ, తనమీది మోజుతో వచ్చిన వెంకటరెడ్డీ ముందుగదిలో కూర్చుని సరసాలాడుకుంటున్నారు. ఎండాకాలం. ఉక్కగా ఉంది. రెడ్డి చొక్కావిప్పి కూర్చున్నాడు. చమటలు కారిపోతున్నాయి.

సడెన్‌గా ఎవరో తలుపుమీద బాదటం మొదలెట్టారు. 'తపాలామనిషా లేక నా ఫ్రెండు మరెవరైనానా?' అనుకుంది చింతామణి తలుపు తియ్యడానికి లేస్తూ.

రెడ్డి మాత్రం కీడెంచి మేలెంచమని చొక్కా తీసుకొని లోపలిగదిలో కెళ్లి తలుపు వేసుకున్నాడు.

గడియ తీయగానే దభాలున తలుపు తెరుచుకుంది. ఎదుట నిల్చున్న మనిషిని చూసి నివ్వెరపోయింది చింతామణి. ఎవరో పెద్దింటి పడుచులాగుంది. మనిషి అందంగా, హుందాగా ఉంది. ఊపిరి సరిగా తీసుకోలేక రొప్పుతున్నది.

"ఎవరు మీరు? ఏం కావాలి?" అంటూ అడిగింది చింతామణి.

ఆ వచ్చిన మనిషి బదులివ్వకుండా, ఇంచుమించు చింతామణిని పక్కకు తోసుకుంటూ లోపలకి వచ్చి గదంతా కలయచూసింది. ఏదో ఆందోళనతో, బాధతో మొహం పాలిపోయి వుంది. నిల్చోవటానికి సత్తువ లేనట్టుగా వచ్చి కుర్చీలో కూలబడింది. కాసేపు కళ్లు మూసుకుని, తనను తాను కంట్రోల్ చేసుకోవడానికి ప్రయత్నిస్తూ,

"నా భర్త ఎక్కడ?" అని అడిగింది. కోపంతోనో, ఏడవటంవల్లోగాని ఆమె కళ్లు ఎరుపెక్కి వున్నాయి.

"భర్తా? భర్త ఎవరు?" చింతామణికి ఏం అడగాలో, ఎలా అడగాలో

కూడా పాలుపోలేదు.

"నా భర్త. వెంకటరెడ్డి"

"మీ భర్తగారి గురించి నాకు తెలియదండీ"అంది చింతామణి బలహీనంగా.

చేతిలో వున్న చిన్న రుమాలుతో కళ్లు అద్దుకుని, ముక్కుచీది చింతామణివైపు కోపంగానూ, అపనమ్మకంగానూ చూసిందావిడ.

"అచ్చా. అంటే ఆయనిక్కడ లేడన్నమాట" ఆ మాటలో వ్యంగ్యం కూడా వుంది.

"మీరేమంటున్నారో నాకర్థం కావటం లేదు"

"అవును. నీలాంటి వాళ్లకు నా మాటలెందు కర్థమవుతాయీ. మీ బిజినెస్ తప్ప మీకేమీ అర్థం కాదు. నీ సంగతి, నీలాంటి వాళ్ల సంగతి, నీజాతి సంగతి అంతా నాకు తెలుసు. మీరు ఎలాంటి మనుషులో నా నోటితోనే చెప్పాలా?"

తన గురించి ఈవిడకు ఎలాంటి అభిప్రాయం వుందో చింతామణికి తెలిసిపోయింది. తను చెక్కిళ్లకు వేసుకున్న పౌడరూ, లిప్‌స్టిక్, రాసుకున్న సెంటూ, కాటుకా, తల్లో పువ్వూలూ అన్నీ తనను అందంగా కాక అసహ్యంగా తయారుచేశాయి. ఈ అలంకరణ లేకపోతే బహుశా ఈవిడకు తన గురించి ఇంత చెడ్డ అభిప్రాయం కలిగేది కాదేమో.

"చెప్పు. నా భర్త ఎక్కడ?" అంటూ హిస్టెరికల్‌గా అరిచింది ఆవిడ, "సరే, ఆయన ఎక్కడ వున్నా నాకేం అభ్యంతరం లేదుగాని, ఆయన పనిచేసే చోట ఏదో దొంగతనం జరిగిందట. పోలీసులు వెదుకుతున్నారీ మహాశయుడికోసం" అంటూ లేచి గదిలో పచారు చేసింది.

అర్థం కాని భయంతో చింతామణి ఆమెను చూస్తూ వుండిపోయింది.

"ఎంతసేపు దాక్కుంటాడులే. సాయంత్రం లోగా పట్టుబడకపోడు" అంటూ కంట్రోల్ చేసుకోలేక భోరుమని ఏడ్చిందావిడ.

"ఎవరికోసం ఆయన ఇలాంటి నీచమైన పని చెయ్యాల్సి వచ్చింది? నీలాంటి బజారు మనుషులకోసం. ఛీ. స్త్రీజన్మకే మచ్చ మీలాంటివాళ్లు. ఒళ్లు చూపి, డబ్బులు గుంజి, మగాళ్లను లొంగదీసుకుని, సాటి స్త్రీల కాపురాలు కూల్చే చీడపురుగులు మీరు. హూఁ. వింటున్నావా? చెవుల్లో సీసం పోసుకున్నావా? నా మాటలు వినిపించటం లేదా? దొంగ తిండి తెగతిని పందిలాగ బలిశావు. మొగుడికోసం పిల్లలకోసం బెంగపెట్టుకుని అస్థిపంజరంలా పైనాను నేను. మా బతుకులు నాశనం చేసి నువ్వేం బాగుపడతావే? మా ఆయనకు మందుపెట్టి, వశపరుచుకుని నన్నూ, నా పిల్లల్నీ రోడ్డు మీది కీడుస్తావా. దేవుడు నీకింత కింతా చెయ్యకపోడు. నా వుసురు, నా పిల్లల వుసురు

## సల్మాన్ కొత్త గర్ల్ ఫ్రెండ్!

కమాల్‌ఖాన్ అనే గాయకుడు సల్మాన్‌కు బెస్ట్ ఫ్రెండ్. తను తయారుచేస్తున్న వీడియోలో సల్మాన్ సరసన నటించేందుకు తగిన అమ్మాయి కోసం వెతుకుతుండగా, సల్మానే కాత్రీనాకైఫ్ పేరు సూచించాట్ట. కాత్రీనా 'బోల్డ్' బొమ్మలను ఎక్కడో చూశాట్ట,



గుర్తుంచుకుని మరీ చెప్పాడు. ముందు బాగా ఎక్కువ డబ్బడిగిన కాత్రీన, సల్మాన్ తనను స్వయంగా కలిసి మాట్లాడాక, ఆ వీడియోను ఉచితంగా సైతం చేసేందుకు అంగీకరించిందట. మరేం మంత్రం వేశాడో ఏమోనని అంతా అనుకుంటున్నారు. ఆమెను తన ఇంట్లోనే వుంచుకుని తన మిత్రులతో ఎట్లా ప్రవర్తించాలో నేర్పిస్తున్నాట్ట సల్మాన్. అంతే కాదు, తన సొంత జిమ్‌లో కాత్రీన సన్నబడేందుకు చిట్కాలు కూడా బోధిస్తున్నాట్ట.

ఎస్.

నీకు తగలకపోదు. ఇంకా ఎన్ని సంసారాలు కూలుస్తావే, నువ్వు చేసిన పాపాలకు పురుగులు పడి చస్తావు."

ఊపిరి ఆడక గొంతు పట్టుకుని కూర్చుండిపోయింది ఆవిడ. చింతామణి ఆమెనోటికి భయపడి గోడకు చేరగిలపడి నిల్చుని,

"నాకేమీ తెలియదు" అంటూ గొణిగింది.

"అబద్ధాలకోర్. నంగనాచిలా మాట్లాడకు. నెలరోజుల్నించీ ఆయన నీ చుట్టూ కుక్కలా తిరుగుతున్నాడని నాకు తెలుసు"

"అయితే ఏమిటి? నేను స్టేజీ ఆర్టిస్టుని. నా దగ్గరకు అభిమానులు చాలామంది వస్తుంటారు. ఎవర్నీ రమ్మని అడగను. వస్తే వద్దనను"

"ఛీ. నీ కల్లబొల్లి కబుర్లూ నువ్వూ. నా మొగుడు నీ పాపిష్టి బొందమీద పెట్టటానికి దొంగతనం చేశాడు. అంటే, నువ్వే ఆ నేరానికి ప్రోత్సహించావన్నమాట. వింటున్నావా? ఆర్టిస్టుననే నీ నీల్గుడు నా దగ్గర కాదు. సంసారాలు కూల్చేదే మీ జాతి. మగాళ్లను నిలువుదోపిడీ చేస్తున్నారు. నా మొగుడు జైలుపాలైతే నేనూ, నా పిల్లలూ ఆకలికి మాడి ఛస్తాం. తెలుసా. ఆయనకోసం కాదు. నా కోసం కాదు. పసిపిల్లల పట్లనయినా కాస్త దయ చూపించవే రాక్షసీ. ఇప్పుడు ఉన్నదున్నట్టుగా పదివేల రూపాయలు తీసుకెళ్లి ఆఫీసులో కట్టేస్తే ఆయన మీద కేసు పెట్టరట. కేవలం పదివేల రూపాయలు. నీకు ఒక్కనాటి సంపాదన."

"పదివేలేంటి? పదివేలు నా దగ్గరెందు కుంటాయి? మీ భర్త నాకు పదివేలు ఎప్పుడూ ఇవ్వలేదు"





"పదివేలు లేదంటావు. సరే. నీ పాపిష్టి డబ్బు నాకెందుకే. ఈ మగాళ్లు మిమ్మల్ని ఎలా ప్ర సన్నం చేసుకుంటారో నాకు తెలియదను కుంటావా! బంగారం తెచ్చి ఒడ్డంటే మీ ఒంటికి తొడుగుతుంటారు. మా ఆయన నీకిచ్చిన నగ లిచ్చెయ్యి."

"మీ భర్త నాకెప్పుడూ ఏమీ ఇవ్వలేదు" చింతామణికి అసలు విషయం అప్పుడప్పుడే అర్థమవుతున్నది.

"మరి జీతమంతా ఏం చేసేవాడు? ఇంట్లో చిల్లిగవ్వ కూడా ఇచ్చేవాడు కాదు. దొంగతనాలు చేసి, పైన సంపాదించిన డబ్బూ ఏం చేశాడు మరి? నీ ఎదాన కొట్టకపోతే ఇంకెక్కడ తగలేశాడే డబ్బంతా? చూడు. నా తిట్లకు బాధపడకు. నేను నా వశంలో లేను. పిల్లల్ని చూసైనా కాస్త కనికరించు. నిన్ను బతిమాలు కుంటున్నాను. నీకు తృప్తిగా వుంటుందంటే నీ కాళ్లు పట్టుకుంటాను. నేనంటే నీకసహ్యమే. నాకు తెలుసు. నీలో ఒక్కపిసరైనా నామీద, నాపిల్లల మీద జాలి వుంటే ఆయన నీకిచ్చిన నగలన్నీ ఇచ్చెయి. ఆయనమీద వాళ్లు కేసు పెట్టకుండా చూడాలి మరి"

"నన్ను నమ్మండి. మీ వస్తువులు నా దగ్గరేమీ లేవు. దేవుడిమీద ఒట్టు. మీ ఆయన పట్టుమని పదిరూపాయలు కూడా ఎప్పుడూ ఇవ్వలేదు. ఇవిగో, కొత్తలో ఒకసారి ఈ దుద్దులిచ్చాడు. గిల్టువి. తీస్కోండి" అంది చింతామణి టేబుల్ సొరుగులోంచి దుద్దులు తీస్తూ.

"బాగానే వుంది. నేను ముష్టెత్తుకోవటానికి వచ్చాననుకున్నావా ఏమిటి? గిల్టువంటున్నావుగా, అవి నీ దగ్గరే పెట్టుకో. మా ఆయనకు నీ వగలు చూసి నా పుట్టి ముంచావే. ఆ నగలు నాకేం తెలియదనుకోకు. మొన్నకు మొన్న ఆయనా, నువ్వూ చెట్టాపట్టాలేసుకుని సినిమా కెళ్లినప్పుడు చూశాను. అప్పుడు నీ ఒంటిమీద వడ్డాణం

వుంది. మెళ్లో నక్లెస్, రవ్వల గాజులు. నాగారం, ఇంకా ఏమేం చూశానో జ్ఞాపకం రావటం లేదు. అవన్నీ త్వరగా బయటకి తియ్యి. ఇస్తావా, యివ్వవా, యిదే చివరి వార్నింగ్"

"అవన్నీ నాకే వుంటే వుండొచ్చుగాక. కాని అవి మీ ఆయన యిచ్చినవి కావు. ఎప్పుడైనా తెస్తే స్వీట్లు, పువ్వులూ, ఓ పౌడరుడబ్బా తెచ్చాడేమో"

"హుఁ. స్వీట్లు. నీ మొహానికి స్వీట్లు కావాలి. ఇంట్లో పిల్లలు ఆకలికి మాడిఛస్తుంటే నువ్వు స్వీట్లు మెక్కుతావా. పాపిష్టిదానా. నువ్వూ, ఆయనా ఎలాగైనా చావండి. నా నగలు నాకిస్తావా లేదా తేల్చి చెప్పు"

చింతామణి మౌనం ఆమెకు మరింత కోపం తెప్పించింది.

"హరి భగవంతుడో, నన్నూ, నా పిల్లల్నీ ఎట్లా రక్షిస్తావురో. నాకష్టాలెట్లా గట్టెక్కిస్తావురో దేవుడా. మా ఆయన్ని ఈ రొచ్చులోంచి ఎలా బయటికి లాగాలో తెలియదాయె. ఈ ముండ డబ్బులివ్వదాయె. ఆయన జైలు పాలైతే నా పిల్లల గతేం కాను. ముండా, డబ్బులివ్వకపోతే నిన్ను చంపనైనా చంపుతాను. అన్నిటికీ తెగించినదాన్ని నేను" అంటు ఏడుపు మరింత పెంచి "నీ కాళ్లు పట్టుకుంటానే రాక్షసీ. నా నగలు నాకిచ్చి ఆయన జైలుపాలు కాకుండా చూడవే పాపిష్టిదానా. ఆయన క్షేమంగా వుంటే నువ్వే మా యిలవేలువని కొల్చుకుంటాను"

చింతామణికి రోడ్డు మీద అడుక్కుంటున్న చిన్నపిల్లలు జ్ఞాపకం వచ్చారు. ఆవిడ ఏడుపు చూసి చింతామణికి కూడా ఏడుపు ఆగలేదు.

"నన్నేం చేయమంటారండీ, నేను చెడ్డదాన్నే. మీ ఆయన్ను నాశనం చేశానంటున్నారు. నన్ను నమ్మండి. దేవుడిమీద ఒట్టేసి, ప్రమాణ పూర్వకంగా చెబుతున్నాను. ఆయనెప్పుడైనా నాకు డబ్బులిస్తే నేను పురుగులు పడిచస్తాను. మేం తిండికి లేని నిరుపేదలమండీ. పొట్టపోసుకోవటానికి డ్రామా కంపెనీలో చేరాం. మా దగ్గర వేలూ, లక్షలూ వుంటే మేమింత నీచంగా ఎందుకు బతుకుతామండీ. ఆయన పెద్దమనిషిలాగ, మర్యాదస్తుడిలాగ కనిపించాడు. అందుకే ఆయన్ను దగ్గరకు రానిచ్చాను. మావి నికృష్టమైన బతుకులు. ఎవర్నీ రానివ్వకపోతే ఎలా గడుస్తుందండీ"

"నీ నటనతో నన్ను మాయ చెయ్యలేవు. నా నగలు నాకివ్వు. ఇవ్వవే. నేను ఏడ్చి నీ కాళ్ల దగ్గర తల వగలకొట్టుకుని ఛస్తాను. ఇస్తావా, ఇవ్వవా? ఇదిగో, నా తల నీ చేతుల్లో నువ్వే నరికెయ్యి"

చింతామణి భయంతో కెవ్వుమని కేకేసింది. ఆమె ఏం చేస్తుందోననే భయంతో వెనక్కి వరిగెత్తి గోడకు నక్కింది. తనది నీచమైన బతుకే. ఈమె గొప్పింటి మనిషే. పతివ్రతే. మరి ఈ పతివ్రత తన కాళ్ల దగ్గర తలపెడితే తన బతుకేం కాను!

"సరేనండి. నగలిచ్చేస్తాను" అంది చింతామణి కన్నీళ్లు తుడుచుకుంటూ.

"ఇదిగోనండి నగలు. ఒక్క విషయం మాత్రం తెలుసుకొని మరీ తీసుకోండి. నాలాంటి నీచురాలు, పాపిష్టిది ఏమేమి చేసి సంపాదించిన నగలో ఇవి. ఇందులో ఏ ఒక్కటీ ఆయన యిచ్చింది మాత్రం కాదు"

టేబుల్ సొరుగు తెరిచి, వడ్డాణం, నెక్లెస్, నాగారం, గాజులు ఒక్కొక్కటే బైటికి తీసింది.

"తీసుకోండి. మీ ఆయన ఎప్పుడూ ఒక్కపైసా అయినా ఇవ్వకపోయినా, ఎవరెవరినో సంతోషపెట్టి, ఒక్కొక్క రూపాయి పోగుచేసి చేయించుకున్న నగలు తీసుకోండి. అవునండీ, అప్పట్నించీ నన్ను తిట్టిపోశారా. తిడితే తిట్టారు లెండి. మీరింత గొప్ప పతివ్రత అయి, మీ ఆయన మంచిచెడ్డల గురించి మీకంత శ్రద్ధే ఉంటే, ఆయన్ను ఎందుకు కంట్రోల్లో పెట్టుకోలేకపోయారు? అన్ని డబ్బులు ఎక్కడ తగలేశాడో, ఎవరికిచ్చారో, నాకైతే తెలియదు"

"ఆ నగలన్నీ కలిపినా అయిదువేలన్నా వచ్చేట్టు లేవే" అందావిడ.

చింతామణి, విసుగ్గా, విరక్తిగా బంగారు కడియాలు రెండు తీసి ఆమెవైపు విసిరేసి, "ఇంకేమీ లేవు మహాతల్లీ. ఇంక వెళ్లండి. ఇంకా సరిపోకపోతే నన్ను బట్టలిప్పి రోడ్డు మీద నిలబెట్టి వేలం వేసుకోండి" అంటూ నిస్సహాయంగా చేతులెత్తి ఆక్రోశించింది.

ఆవిడ నగలన్నీ కొంగులో కట్టుకుని మరో మాట మాట్లాడకుండా వెళ్లిపోయింది.

ఆవిడ నిష్క్రమించటమేమిటి లోపల్నించి వెంకటరెడ్డి ఒక్క గంతులో గదిలో కొచ్చాడు. మొహంలో నెత్తురు లేదు. కన్నీళ్లు తుడుచుకొన్నట్టుగా వుంది. కళ్లలో ఓటమి.

"నువ్వు నాకెప్పుడు నగలిచ్చావో చెప్పు" అంటూ నిలదీసింది చింతామణి.

"నగలా. నేను నీకేమీ యివ్వలేదే. కాని అది, నా భార్య నీ ముందర ఏడ్చింది. ప్రాధేయపడింది"

"అదే. అదే. నువ్వెప్పుడు నగలిచ్చావూ అని అడుగుతున్నాను" అంటూ బిగ్గరగా అరిచింది చింతామణి.

"నాభార్య. ఉత్తమురాలు. వాళ్ల నాన్న జమీందారు. అలాంటి పేరు ప్రతిష్టలున్న రెడ్డిరాజుల వంశపు యిల్లాలు నీ దగ్గర ఏడ్చి, నీ ముందర మోకరిల్లి, నిన్ను బతిమాలి...ఛీ...నీ లాంటి అణాకాణీ మనిషి కాళ్లమీద పడి వేడు కొని... హా...నా భార్యకు ఎంత అవమానం. మాకూ, మా కుటుంబాలకే ఎంత సిగ్గుచేటు. నాకు నిష్కృతి లేదు. నేను చేసిన పాపానికి దేవుడు నన్ను క్షమించడు. నేను నీచుణ్ణి. నీలాంటి చవకబారు మనిషి ముందర నా భార్య విలువ దిగజార్చాను. నీచురాలా" అంటూ చొక్కా వేసుకొని చింతామణిని పక్కకు తోసేసి వెళ్లిపోయాడు వెంకటరెడ్డి.

చింతామణి కింద కూలబడి రెండు చేతుల్తోనూ తలపట్టుకొని వెక్కివెక్కి ఏడ్చింది. క్షణికోద్రేకంలో జీవితమంతా కష్టపడి సంపాదించుకున్న నగలన్నీ యిచ్చేసింది. అన్యాయం. మోసం. తమలాంటి వాళ్ల బతుకింతే. అందరికీ తామే చులకన.

■



## ఓ సాథియా...!

అని పిలుస్తున్నాట్ట వివేక్ఒబెరాయ్, ఐశ్వర్యారాయ్‌ను. 'కహదో నా' చిత్రంలో వివేక్, ఐశ్ కలిసి చేస్తున్నారు. ఈ మధ్య బాలీవుడ్ పేపర్లలో హెడ్ లైన్లలో వివేక్ పేరు కనిపించేందుకు కారణం ఐశ్ మీద అతనికి ఏర్పడిన అభిమానమే నంటున్నారు. ముఖ్య సన్నివేశాలన్నీ ఏ ఆటంకాలూ లేకుండా షూటింగులు జరుపుకున్నాక, వివేక్, దాన్ని సెలబ్రేట్ చేసుకునేందుకు ఓ కుక్కపిల్లను ఐశ్‌కు కొనుక్కొచ్చి కానుకిచ్చాట్ట. దానికి ఐశ్ 'సన్ షైన్' అని తక్షణం పేరెట్టేస్కుందిట. దానికి బదులుగా ఐశ్, మెరిసే కళ్ల ఆ హీరో వివేక్‌కు ఓ మాంచి చాక్లెట్ కేక్ ఇచ్చిందట. అంతేనా జరిగింది? అంటే, కోల్‌కటాలో ఐశ్ నటిస్తున్న బెంగాలీ చిత్రం 'ఛోకర్ బాలీ' షూటింగులప్పుడు వివేక్, ముంబయి నుంచి అక్కడికి విమానంలో వచ్చాట్ట. అక్కడి హాట్ నైట్ స్పాట్ అయిన ఓ చోట జనం ఇద్దరినీ కలిసి సరదాగా వుండటం చూశారట. మరి రాణివేం చేస్తాడో?

ఎస్.

